ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

-కలెక్టర్ భారతి హోళికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోళికేరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ నిర్ణయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

సన్నాహక సభలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 14. ప్రభాతవార్త ;
ఈ నెల 18న నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో 18న నిర్వయించే సీఎం బహిరంగ సభ ప్రాంగణంలో తూంకుంట మున్సిపల్ బీఆర్ఎస్ నేతలతో మంత్రి శనివారం సన్నాహక సమావేశాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ మేడ్చల్‌కు రానున్నారని, 18న సాయంత్రం 4 గంటలకు నిర్వయించే ఈ సభను విజయవంతం చేయడానికి నాయకులు ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రచారం చేసి అందరిని తీసుకొచ్చే విదంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల వారిగా టార్గెట్‌ను నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా కార్యకర్తలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైర్మన్ వాణి వీరారెడ్డి, మాజీ ఎంపిపిలు చంద్రశేకర్, యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు
రాష్ట్రంలో సీఎం కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృకి ఆకర్శితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో నిర్వయించే సీఎం కేసీఆర్ సభా ప్రాంగణంలో శనివారం మంత్రి సమక్ష్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోని ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ పథకాలతో ఎక్కడా లేని అభివృద్ధి జరిగిందని, ఈ పథకాలను చూసి నిరంతరం ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన మహేందర్, సదాశివ, నవీన్, భిక్షపతి, నర్సింగ్‌రావు, రమేష్, ముత్యాలుతో పాటు 50 మంది, నాయకులు పాల్గొన్నారు.

నేడే తెరపడనున్న కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ?

- ఎవరికివారే యమునాతీరే అన్నట్లుగా 'పట్నం' కాంగ్రెస్ - వర్గ పోరుతో ఇబ్బందుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు - ఎవరికి వారే టిక్కెట్ తనకేనంటు జోరుగా ప్రచారం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:
హస్తం పార్టీలో టిక్కెట్ల పంచాయితీ ముదురుతుంది.నేడు పార్టీ అధిష్టానం టిక్కెట్లు ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ వార్తలతో ఆ పార్టీ ఆశావాహుల్లో టెన్షన్ మొదలయ్యింది. టిక్కెట్టు రాకపోతే మరో పార్టీలకు పోయి పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నామని పార్టీ అంతర్గత సమావేశాల్లో సంకేతాలు ఇస్తునే ఉన్నారు. ఇప్పటికే ఆశావాహులు డిల్లి నేతలను కలిసి వారి గోడును చెప్పుకొని ప్రసన్నం చేసుకున్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్‌రెడ్డి రంగారెడ్డికి టిక్కెట్లు ఖరారయినట్లు జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు.మరోవైపు కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయులు మర్రినిరంజన్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి,బట్టిల అండతో గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

మూడు ముక్కలాట...

అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండటంతో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మూడు ముక్కలాటగా తయ్యారయ్యింది.ఎన్నికలు దగ్గర పడుతుంటంతో టిక్కెట్ల రాజకీయం జోరుగా పుంజుకుంది. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నేతల్లో భయం మొదలయ్యింది. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నుండి ఒక్క టికెట్టు కోసం ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు.అధిష్టానం మేరకే నడుచుకుంటున్నామంటూ వేదికలపై ప్రచారం చేసుకుంటనే నియోజకవర్గంలో మాత్రం దానికి వ్యతిరేకంగా పనులు చేస్తున్నారు.ఈ నేతలు ఎవరికి వారే టిక్కెట్టు తనకే వస్తుందంటూ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. దీంతో కార్యకర్తల్లో అయోమయ పరిస్థితి నేతకొంది.

వర్గపోరుతో ఇబ్బందులు..

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నేతల్లో అధిపత్య పోరు పతాక స్థాయికి చేరుతోంది.ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి,దండెం,మర్రి మూడు వర్గాలుగా వీడిపోయి ఎవరికి వారే టిక్కెటు తనకే దక్కుతుందంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు.ఎన్నికలు దగ్గర పడుతుండటంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు ఎవరి వర్గంతో వారు కార్యకర్తలతో ఎన్నికల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి ప్రచార రథాలు సైతం సిద్ధం చేసుకున్నారు. ఇటీవల మల్‌రెడ్డి రంగారెడ్డితన వర్గంతో నియోజవర్గంలోని పెద్దంబర్ పేట్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బూత్ కమీటి శిక్షణ పేరుతో సమావేశాన్ని నిర్వహించారు. శనివారం దండెం రాంరెడ్డి అదే ఫంక్షన్ హాల్లో తన వర్గంతో సమావేశాన్ని నిర్వహించారు.మర్రి మాత్రం బయటికి రాకుండ తన వర్గంతో రహస్య సమావేశాలు

నిర్వహిస్తున్నటు సమాచారం. దీంతో ముగ్గురు సీనియర్ నేతల మధ్య నెలకొంటున్న వర్గ పోరు ఆ పార్టీ అగ్రనేతలకు తలనొప్పిగా మారింది. దీంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు అందోళనకు గురవుతున్నారు.

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌కు బలమైన కేడర్...

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉంది.ఇటీవల పలు ప్రైవేటు సంస్థలు నిర్వహించిన సర్వేలో వచ్చే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉందని తెలింది.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాలు పార్టీలతో మాహా కేటమి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అయితే ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానం మహా కూటమిలో భాగంగా టిడిపికి వచ్చింది. కాగా ఇబ్రహీంపట్నం నుండి హస్తం టిక్కెట్‌పై భారీగా ఆశలు పెట్టుకున్న మల్‌రెడ్డి రంగారెడ్డి బిఎస్‌పి నుండి పోటీ చేసి స్వల్ప ఓట్లతో అయన ఓటమి పాలయ్యారు.మహా కూటమిలో భాగంగా కాంగ్రెస్ బలపరిచిన టిడిపి అభ్యర్థిని ఓటమి పాలు చేసారు. కాగా వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో ముగ్గురు నేతలు పోటీలో ఉండటంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో మరో సారి ఓటమి పాలవకతప్పదని రాజ కీయ విశ్లేషకులు అంటున్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఇబ్రహీం పట్నం టిక్కెట్టు ఆశించే నేతలకు టిక్కెట్టు రాకపోతే రెబల్‌గా పోటీలో ఉండే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ కేడర్‌లో భ యం పుట్టుకుంది.

ఎవరికివారే జోరుగా ప్రచారం...

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనే అంటు నియోజకవర్గంలో మల్‌రెడ్డి రంగారెడ్డి,మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. నియోజవర్గంలో ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా నడుచుకుంటూన్నారు.నేతల వ్యవహారంతో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం జరుగుతుంది. ఎవరికి వారే పార్టీ శ్రేణులతో సమావే శాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులనే అయోమయానికి గురిచేస్తున్నారు.మల్‌రెడ్డి రంగారెడ్డి టిపిసిసి అధ్యక్షుల అందడతో తనకే లభిస్తుందని, ఉత్తమ్‌కుమార్,బట్టి విక్రమార్క ఆశిస్సులు తనకే ఉన్నాయని దండెం రాంరెడ్డి, స్థానిక ఎంపి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నమ్ముకొని తనకే లభిస్తుందని ప్రచారాలను చేసుకుంటున్నారు. ఏదేమైన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టిక్కెట్ తనకంటే తనకే వస్తుందంటూ ప్రకటనలు చేస్తుండటంతో పార్టీ శ్రేణులను అయోమయంలో పాడేసింది.ఈ ముగ్గురిలో ఎవరికి టిక్కెట్టు వచ్చిన మరో ఇద్దరు ఇతర పార్టీల నుండి పోటీలో ఉండే అవకాశం ఉంది.

శ్రీవారి ఆలయంలో ఘనంగా పూలంగి సేవ

కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త
పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి అభిషేక పూజల అనంతరం పలు రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరించి పూలంగి సేవ నిర్వహించారు.పూలంగి సేవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాగా దేవాలయంలో ఆదివారం నుంచి నవరాత్రి సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో శ్రీమహలక్ష్మీ,శ్రీపద్మావతి అమ్మవార్లకు కుంకుమ అర్చన నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

విశేష అలకంరణలతో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీనివాసుడు

దసరా సెలవులు అనంతరం ఎన్నికల శిక్షణను నిర్వహించాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :
దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు ఎన్నికల శిక్షణ నిర్వహించాలనే ఆలోచనను విరమించుకోవాలని అధికారులును టీఎస్‌యూటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్పలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ విద్యా సంవత్సరం, సెలవులకు ముందే ఉపాధ్యాయులు విఫరీతంగా భోదన, పేపర్ వర్క్ చేశారని తెలిపారు. అబ్యాస మిత్ర, ఎఫ్ఎల్ఎన్, ఎస్ఈఎఎస్, ఉన్నతి, మొదలు, సాదారణ,అకాడమిక్, షెడ్యూల్‌లో ఉండే ఎఫ్ 1, ఎఫ్ 2 మరియు ఎస్ఎ 1 వంటి వాటి పనిలో ఉపాధ్యాయులు మానసికంగా శారీరకంగా అలసిపోయారన్నారని జిల్లా అదికారులకు కూడా తెలుసన్నారు. సెలవులకు ముందే తమ కుటుంబాలతో తమ సొంత గ్రామాలకు వెళ్లి పోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సెలవుల్లో ఉపాధ్యాయులను అందుబాటులో ఉండమని మేసేజ్‌లు పెట్టడం, ఎలక్షన్ శిక్షణలకు తప్పని సరిగా రావాల నడం ఉపాధ్యాయును ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. జిల్లా అదికారులు సెలవులను గమనంలోకి తీసుకోవాలని, సెలవుల అనంతరం ఎలక్షన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కోరారు.

ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం

చౌదరిగూడ కార్తీకేయనగర్‌లో బతుకమ్మ వేడుకలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి. బతుకమ్మ వేడుకల్లో భాగంగా మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గత రెండు, మూడు రోజులుగా మహిళలు వివిధ రకాల పూవులను సేకరించిన మహిళలు బతుకమ్మలను తయారు చేశారు. తీరొక్క రంగుల పూలతో బతుకమ్మను పేర్చి పసుపు, కుంకుమతో గౌరమ్మను చేసి భక్తి, శ్రద్దలతో పూజ చేసి వేడుకలను ప్రారంభించారు. ఆడపడచులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను ఒక చోట చేర్చి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, కార్తీకేయనగర్, వైష్ణవినగర్, స్వర్ణగిరికాలనీ, వెంకటసాయినగర్, మక్తా, సాదత్‌ఆలీగూడ, ఎదులాబాద్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, లింగాపూర్ తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావనియాదవ్, సర్పంచులు బైరు రమాదేవి, నిరుడి గీత, చిలుగూరి మంగమ్మ, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, కొమ్ముడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, బండారి వసంత, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో సర్కార్ చెలగాటం : ఎంపిపి

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరితోనే గ్రూప్-1, 2 పరీక్షలు రద్దు చేయడం, వాయిదా వేస్తుండటంతో అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఓటీపీ మోర్చ జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలు వేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడానికి బీఆర్ఎస్ సర్కార్ తప్పుడు విధానాలే కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేసి విస్మరించిందని 40 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో సీఎం కేసీఆర్ ఆటలాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గ్రూప్-1, 2 పరీక్షల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ, యువకులు కుటుంబాలను వదిలి ఎన్నో వ్యయప్రయాసాలకొర్చి ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని టిఎస్‌పిఎస్‌సీలో అక్రమాలు, తప్పుడు విధానాలతో పరీక్షలు రద్దు చేయడం, వాయిదాలు వేయడంతో తీవ్ర నిరాశ, నిస్పృహలతో అభ్యర్థులు మనోవేధనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి నిరుద్యోగుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందని అభ్యర్థులు అసహనానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని ఎంపిపి సూచించారు.

టీఎస్పీఎస్సీని వెంటనే రద్దు చేయాలి

-అఖిల పక్ష రాజకీయా, ప్రజాసంఘాల డిమాండ్
- జాతీయ రహదారిపై నాయకుల ధర్నా
- కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నాయకుల అరెస్టు

జాతీయరహదారిపై ధర్నా చేస్తున్న అఖిల పక్షం నాయకులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వైఫల్యాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఆగమైపోతుందని, ఈ బోర్డును వెంటనే రద్దు చేయాలని షాద్‌నగర్ అఖిల పక్ష రాజకీయా, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం షాద్‌నగర్ జాతీయ రహదారి 44పై అఖిలపక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రంలో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న టీఎస్పీఎస్సీ పూర్తిగా వైఫల్యం చెందిందని, బోర్డు చైర్మన్‌తో సహా సభ్యులందరిని వెంటనే తొలగించి టీఎస్పీఎస్సీ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమీషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని వారు కోరారు. అస్తవ్యస్తంగా తయారైన ఈ ప్రభుత్వ తీరుతో నిరుద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, పానుగంటి పర్వతాలు, రాజు, పి.రఘు, చెన్నయ్య, దొడ్డి శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్, ఈశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

-ముస్తాబైన మండపాలు

ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:
దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా వివిధ అకృతులు, లైటింగ్ సెట్టింగులతో దుర్గామాత మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ మైదానం, మున్సిపల్ కార్యాలయ ఆవరణ, ఎదులాబాద్‌రోడ్డు నాగులమ్మ, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బస్‌టెర్మినల్ సమీపంలోని గోల్డెన్‌యూత్ వద్ద, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, చౌదరిగూడ తదితర కాలనీల్లో నిర్వహకులు దుర్గామాత మండపాలను ఏర్పాటు చేశారు. ఆదివారం మండపాలలో దుర్గామాతను ప్రతిష్టించి 9 రోజుల పాటు వివిధ అలంకారాలతో అమ్మవారిని పూజించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలో మొదటి రోజు ఆదివారం శ్రీబాలత్రిపురసుందరీదేవి, 16న శ్రీగాయత్రీదేవి, 17న శ్రీఅన్నపూర్ణదేవి, 18న శ్రీమహాలక్ష్మి, 19న శ్రీమహాచండీదేవి, 20న శ్రీసరస్వతీదేవి, 21న శ్రీలలితత్రిపురసుందరీదేవి, 22న శ్రీదుర్గాదేవి, 23న శ్రీమహిషాసురమర్థినిదేవి అలంకారంతో దుర్గామాతకు నిత్యం ప్రత్యేక పూజలు చేయనున్నారు. దసరా పండుగ అనంతరం దుర్గామాత ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

-అక్టోబర్ 15 నుండి 25 వరకు ఉత్సవాలు
-రోజుకో అలంకరణలో అమ్మవారు దర్శనం
-శోభాయమానంగా కన్యకపరమేశ్వరి ఆలయం
-ఉత్సవాలకు సర్వం సిద్ధం: అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త

ఉత్సవాలకు ముస్తాబైన ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయం

ఆమనగల్లు, అక్టోబర్14, ప్రభాతవార్త:
దసర శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి ఆలయం అందంగా ముస్తాబైంది. అక్టోబర్ 15 నుండి 25 వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. రోజుకో అవతారంలో 12రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేయనున్నారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా దసరశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయాన్ని వివిధ వర్ణాలతో అద్దించి చూడముచ్చటగా తీర్చిదిద్దారు. కన్యకపరమేశ్వరి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో విద్యుత్ వెలుగులతో జిగేల్లుమంటున్నది. ఆలయ పరిసరాలు పండగ వాతావారణాన్ని సంతరించుకోగా, ప్రధానాలయం శోభాయమానంతో దర్శనమిస్తున్నది. ఆలయ పరిసరాలు శుభ్రత చర్యలు చేపట్టి, చదును చేసి సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయం నుండి ప్రధాన రహదారి వరకు మిరుమిట్లు గొలుపేవిధంగా విద్యుత్ తోరణాలు, చిరు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరొబొమ్మ రాంమోహన్‌గుప్త ఎప్పటికప్పుడు ఉత్సవాల ఏర్పాట్లు, జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తూ అవసరమైన ఏర్పాట్లు కల్పిస్తున్నారు. శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరిగే దసరశన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఏటా ఉత్సవాలలో పాల్గొనేందుకు పట్టణ భక్తులతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఈఏడాది కూడా భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు ఉండడంతో అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా 12రోజుల పాటు నిర్వహించే దసర శరన్నవరాత్రి ఉత్సవాల వివరాలను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త వివరించారు. అక్టోబర్ 15 మొదటిరోజున అమ్మవారు బాలతిప్రపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం, అభిషేకం, గణపతి పూజ, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, కలుశస్థాపన వంటి కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. అలాగే 16న శ్రీశాఖాంభరి దేవి అవతారం, 17న శ్రీగాయిత్రిదేవి, 18న శ్రీధనలక్ష్మిదేవి, 19న శ్రీఅన్నపూర్ణదేవి, 20న శ్రీ సరస్వతిదేవి, 21న శ్రీలలితాదేవి, 22న శ్రీదుర్గాదేవి, 23న శ్రీ మహిషాసురమర్దిని, 24న రాజరాజేశ్వరిదేవి, ఉత్సవాల చివరిరోజు 25న శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. ఉత్సవాలలో భాగంగా నిత్యపూజలు, లలితాపారాయణం, వడి బియ్యం, కుంకుమార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రతం, విష్ణుసహస్రనామ పారాయణం, సుద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలు, శమిపూజ, చివరిరోజు ఉద్వాసన, ఊరేగింపు, పూర్ణాహుతి, వేలంపాట వంటి కార్యక్రమాలు ఉంటాయని అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మగుప్త, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త(డాక్టర్ వాసు)లు తెలిపారు.

కన్యకపరమేశ్వరి ఆలయంలోని మూలవిరాట్ శ్రీవాసవిమాత అమ్మవారు

కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి

-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్,అక్టోబర్ 14, ప్రభాతవార్త:
ఈ నెల 16న వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిగుల్లపల్లి గ్రౌండ్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సభాస్థలిని వారు పరిశీలించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోమవారం కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభ వుంటుందని, సాయంత్రం 4 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి సభ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఈ సభకు వికారాబాద్ నియోజకవర్గము నుంచి, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని తెలిపారు. ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 గ్యారంటీ కార్డుల ఉద్దేశ్యం ప్రజలకు తెలియజేయడమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చే ముఖ్యనాయకులు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్తహర్ షరీఫ్, బిఆరెస్ ముఖ్య నాయకులు హన్మంత్‌రెడ్డి, వీరితో పాటు వేల మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయిని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్

పొన్నాల గతే మీకు పడుతుంది

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : నాలుగున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో పని చేసిన పొన్నాల లక్ష్మయ్యపై కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కండకావరం, అహంకారపూరితమైనవని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. తెలంగాణలో టికెట్లు ఇప్పిస్తామని వసూలు చేసిన సొమ్ముతో ఢిల్లీలో డబ్బు సంచులు పంపిణీ చేసి పొన్నాలకు అపాయిట్మెంట్ దొరకకుండా రేవంత్‌రెడ్డి అడ్డుపడ్డారని దానం దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అవకాశం ఇవ్వకపోతే పొన్నాల సీనియార్టీని గౌరవించే ప్రయత్నాలు చేయకపోగా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీలపట్ల రేవంత్‌రెడ్డి వైఖరి అర్థమవుతుందని దానం విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్యపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దానం నాగేందర్ ఫిల్మ్‌నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పొన్నాల చావు గురించి మాట్లాడిన రేవంత్‌రెడ్డికి ఆ భగవంతుడు జీవితకాలం జీవితాన్ని ఏమైనా రాసి పెట్టాడా అని దానం ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలోని అంజన్ కుమార్ యాదవ్, హనుమంతరావు, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కత్తి వెంకటస్వామి లాంటి సీనియర్ నేతలు ఆత్మ ప్రక్షాళన చేసుకోవాలని, నేడు పొన్నాలకు పట్టిన గతే రేపు మీకు పడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకులను ఏదో ఒకరోజు పార్టీ నుంచి బయటికి పంపకముందే గౌరవప్రదంగా తప్పుకోవాలని దానం సూచించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకే పార్టీ టికెట్ నిరాకరించిన చరిత్ర కాంగ్రెస్‌దని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సోనియాను సైతాన్ అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టిన వలస నాయకుడు రేవంత్‌రెడ్డే ఈరోజు వాళ్ళకు ముద్దయ్యాడని ఆరోపించారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మేరా మట్టి మేరా దేశ్

మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కొరదాల నరేష్

మూసాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో స్థానిక యువకులు శనివారం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మేర మట్టి మేరా దేశ్ అనే కార్యక్రమం ఆజాద్ కి అమృత్ మహోత్స వంలో భాగంగా దేశమంతటా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతి నగరం నుండి మట్టిని సేకరించి దేశమంతటా మట్టిని కలిపి ఒక స్ఫూర్తి చిహ్నాన్ని ఏర్పాటు చేస్తారని తెలిపారు. అమరవీరుల స్థూపం (అమృతవాటిక) నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాజు, రఘు, కేశవరావు, అనిత, రమేష్, అమర్‌నాథ్, సంతోష్, శ్రీకాంత్, శివలింగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఆధారంగా బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

రంగధాముని చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ సందర్భంగా రాజకీయాలకి అతీతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలకు సంబంధించి శనివారం రంగధాముని చెరువు వద్ద పరిశీలన చేసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆడపడుచులు అత్యంత వైభవంగా చేసుకునే పండుగ బతుకమ్మ అని అయితే ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయాలకు అతీతంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరుపాలని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిరునామా అయిన బతుకమ్మపై ఎన్నికల కమీషన్ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ కోడ్ వలన అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయడంలేదని అసహనం వ్యక్తం చేశారు. ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా లైటింగ్, మంచినీళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎలక్షన్ కమీషన్ వారు ఆలోచించి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ ఏర్పాట్లు జరపాలని మాధవరం విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యేను గెలిపించుకుంటాం

ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్న ప్రజలు

జీడిమెట్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త : 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని ఎచ్ఏఎల్ కాలనీ, ఏరోనాటిక్స్ రెసిడెంట్స్ అండ్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎచ్ఏఎల్ కాలనీ వెస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎచ్ఏఎల్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కే తమ మద్దతు అని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని వారు ఏర్పాటు చేసిన సభలో మేళతాళాలతో శనివారం తమ కాలనీకు ఆహ్వానించి, తమ కాలనీల అభివృద్ధికి కృషి చేసినందుకు, ఎల్లవేళలా తమకు అండగా ఉండి సహాయ సహకారాలు అందించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరోనాటిక్స్ రెసిడెంట్స్ అండ్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కమలాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, వీరయ్య చౌదరి, వేణుగోపాల్, బాలరెడ్డి, సాంబయ్య, డాక్టర్ రాజేశ్వర్‌రావు, వెంకటప్పయ్య, మాధవరావు, అంజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఎచ్ఏఎల్ కాలనీ వెస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.వి ఆంజనేయులు, అప్పలరాజు, కృష్ణరెడ్డి, శ్యామ్‌కుమార్, శ్రీనివాస్‌చర్య, వినోద్, శ్యామ్, వెంకట్, రవికుమార్‌లు పాల్గొన్నారు. ఎచ్ఏఎల్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.వీ మూర్తి, రమేష్‌రెడ్డి, డి.సంతోష్, కె.శ్రీనివాస్‌రెడ్డి, దుర్గ ప్రసాద్, జానీబాసా, ఆర్.ఎస్.వీ శంకర్, చంద్రనాయక్, ఎం.ప్రసాద్, భైరయ్య, కె.ధనలక్ష్మీ, పి.అనిత, టి.ఆరుణకుమారి పాల్గొన్నారు.

మనిషిని మనిషిగా గుర్తించడమే బౌధిజం

సింగూరు పాండు

రైటప్: అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న సింగూరు పాండు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ధమ్మదీక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని దయారు గూడలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో సింగూరు పాండు అధ్యక్ష తన పంచశీలను పటించి బుద్ధవందనం చేసి ధమ్మదీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగూరు పాండు మాట్లాడుతూ ముందుగా మనం ధన్యవాదాలు చెప్పుకోవాల్సి వస్తే అగ్రరాజ్యం అమెరికాకు చెప్పుకోవాలని, ఎందుకంటే సమానత్వాన్ని కలిగిన బౌద్ధమే అన్ని పరిష్కారాలకు మార్గం చూపిస్తుందని బాబాసాహెబ్ అన్న మాటలను తూచా తప్పకుండా పాటిస్తున్న అగ్రరాజ్యం అమెరికాలో నేడు నిలువెత్తు విగ్రహాన్ని ఈరోజు ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకు గాను ఆ దేశానికి ఆ ప్రభుత్వానికి జై భీమ్లు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ మన దేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన ఆయన విగ్రహాలపై దాడులు జరుగుతుంటే ప్రపంచ దేశాల్లోనేమో ఆయనకు దండలు వేసి జేజేలు కొడుతున్నారన్నారు. కానీ ఏది ఏమైనప్పటికీ చివరికి ధర్మమే గెలుస్తుందని, ధర మ్మం అంటేనే బౌద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరికీ దీక్ష దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ నిత్యమాల కార్యదర్శులు నరసింహా, మద్దెల గిరి, సంఘం సభ్యులు గునుగుంట యాదగిరి, కళ్లెం శివకుమార్, మహిళా అడ్వకేట్ సింగూరు శిల్ప తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

అమావాస్య పూజల్లో పాల్గొన్న జంపనప్రతాప్, సుస్మిత

బోయిన్‌పల్లిలో కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, బిజెపి నాయకురాలు సుస్మిత, జోగిని శ్యామల

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: అమావాస్యను పుర స్కరించుకొని శనివారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయం, చిన ్నతోకట్ట, కట్ట మైసమ్మ దేవాలయాలో ్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బిజెపి నాయకురాలు డాక్టర్ సుస్మితా శంకర్ రావ్, జోగిన శ్యామలలు పాల్గొని పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావ్, అజిత్, అరుణ్ యాదవ్, జాజుల సాయి,క్రాంతి, టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

వివిధ అలంకారాలలో విద్యార్థినులు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : సెయింట్ అంథోనీ విద్యాసంస్థలు కొంపల్లి, సుచిత్రలో శనివారం ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. బతుకమ్మ పండుగ విశిష్టను విద్యార్థులు నృత్య రూపం ద్వారా నవరాత్రులు, 9 రకాల బతుకమ్మ గురించి, దసరా పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. తర్వాత విద్యార్థులు పూలతో చేసిన బతుకమ్మలతో నృత్యం చేసి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తర్వాత పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందరరాజు మాట్లాడుతూ మన పండుగలు ప్రకృతిలో భాగంగా ఉంటూ మన దేశ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు, మత విశ్వాసాలతో కూడుకున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ సరిత నరిశెట్టి, ప్రిన్సిపాల్ క్రిస్టీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

చిక్కడపల్లి అక్టోబరు 14 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని నియోజకవర్గం బిజెపి సీనియర్ నేత డిఎస్.రెడ్డి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడమే కారణమని శనివారం గాంధీనగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని, నేటికి కూడా డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని, ఇప్పటికీ దాదాపు అన్ని డివిజన్‌లలో కాలనీలు, బస్తీలలో రోడ్లు సరిగాలేవని, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తాను కేటాయించిన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందే తప్ప మరే నిధులతో మాత్రం జరగడం లేదని అన్నారు.

ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు14 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. శనివారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగారపు రమేశ్, చేపూరి లక్ష్మణ్, ఏ.బాలకుమార్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, పల్లెర్ల రమేశ్, సింగారపు శంకర్, శంకరయ్య, బాపు, బాలచందర్, సురేందర్‌గుప్త, న్యాయవాది వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో టీ హోప్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టి హోప్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి మహిళలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని, నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజల చేయాలని, ఆ అమ్మవారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలన్నారు. టీ హోప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆరు డివిజన్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీగా పాల్గని బతుకమ్మ ఆటలు ఆడి, పాడారు.

నగరంలో జరిగిన విండో ఎంటర్‌టైన్‌మెంట్స్ వారు నిర్వహించిన మిస్ అండ్ మిసెస్ గోల్డన్ ఫేస్ ఆఫ్ సౌత్ ఇండియా 2023 కార్యక్రమంలో పాల్గొన్న సినినటి కవిత,వ్యవస్థాపకులు ఎండి.గోపినాథ్ ,రవి,ఇతర మోడల్స్ పాల్గొన్న చిత్రం

15నుంచి సీతారాంబాగ్ రామమందిరంలో ప్రారంభం కానున్న భారత భాగ్య సమృద్ధి యజ్ఞం

ఏకదాటిగా 45 రోజుల పాటు మహా యజ్ఞం

గోషామహల్,అక్టోబర్ 14ప్రభాతవార్త:భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికై,భారతీయుల శ్రేయస్సు కాంకిస్తూ ప్రపంచ శాంతి,సామరస్యాన్ని కాపాడడానికి, భాగ్యనగర పురోభివృద్ధిని కోరుకుంటూ సనాతన ధర్మ సంప్రదాయాలకు అనుగుణగా 45 రోజులపాటు మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని లతామా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాధవిలత తెలిపారు.ఈమేరకు శనివారం సీతారాంబాగ్ శ్రీరామ దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధులు ఆర్.ఎల్.ఎన్‌రావు,యమన్‌సింగ్‌లతో కలిసి ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదిన ఆశ్వయుజ శుద్ధ నుండి ప్రారంభమై నవంబర్ 27వ తేదిన కార్తీక ఫౌర్ణమి వరకు మహా యజ్ఞం కొనసాగుతుందన్నారు. సహస్ర చండీ సహిత మహా రుద్ర కామేశ్వర,కామేశ్వరి యాగం జరుగుతుందన్నారు. 36రకాల వైధిక విదుల,12 రకములైన కళ్యాణాలతో పాటు పలు విధములైన హోమాలు కూడా జరుగుతాయన్నారు.భారత భాగ్య సమృద్ధి అన్ని పేరు యజ్ఞానికి పెట్టడానికి గల కారణాలు వివరిస్తూ దేశమంటే మట్టికాదోయ్,మనుష్యులని మహాకవి అన్నట్లు భారతీయులందరు సమృద్ధి సాధిస్తే తప్ప దేశ సమృద్ధి సాధించలేమని అంటూ ఈ యజ్ఞం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.సమృద్ధితోపాటు దేశ పౌరులం దరికి, ప్రజల హిత కొరుతూ ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు ఈ యజ్ఞస్థలంలో నిర్వహించ బడుతాయని తద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ యజ్ఞంలో ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొన్న వల్సిందిగా కోరారు.

కార్వాన్ ధార్మిక ఉత్సవ సమితి అధ్యక్షులుగా నాతి మురళి కృష్ణ గౌడ్

మెహిదీపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కార్వాన్ ధార్మిక ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా నాతి మురళి కృష్ణ గౌడ్ నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా కె. సంజయ్ సింగ్, ఠాకూర్ శైలేందర్ సింగ్, ఎ.మహేష్ కుమార్, అంతారం రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎ.గోవర్ధన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె.కృష్ణ, రాచకొండ శ్రీకాంత్ సాగర్, ఎన్.రమేష్, కార్యదర్శులుగా పడాల అనంత్ కృష్ణ, ఎం.శంకర్, కె. జవహార్, పంబి వేణు, ఎ.సాయినాథ్, ఆర్.రక్షిత్, కోశాధికారిగా కె.ఈశ్వర్, మండప ఇన్‌చార్జిగా ఎస్.దీపక్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా కె.బాబు, జి.హరినాథ్, సి.అమిత్ కుమార్, నితేష్, ఆర్.పవన్ కుమార్, ఎస్.శ్యామ్‌లింగం, మనోహర్, సలహాదారులుగా మదన్ జాదవ్, ప్రేమ్ కుమార్, ఎస్.జ్ఞానేశ్వర్, పంబి శ్రీనివాస్, కె.జైహింద్, జి.కృష్ణ, ఎస్.గోవింద్, ఎం.నరేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాతి మురళి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ..కార్వాన్ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దర్బార్ మైసమ్మ దేవాలయం వద్ద ప్రతి సంవత్సరం మాదిరిగానే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాతా వైష్ణవి దేవి విశాల జాగరణ, అన్నదానం, దుర్గాష్టమిని పురస్కరించుకొని శాంతి యజ్ఞము కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎప్పుడూ ఆదరణ

జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

వెంగళ్‌రావు నగర్‌లో పార్కులో వాకర్స్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎప్పుడూ ఆదరణ ఉంటుందని జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వెంగళ్‌రావునగర్ డివిజన్ సిద్ధార్థనగర్, మధురానగర్ పార్కులలో వాకర్స్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో తమకు మద్దతు ఇవ్వాలని వాకర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బిట్ల శశీల్‌కుమార్, ఎర్రకృష్ణకుమార్, దూడల రవీగౌడ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కావాలనే తప్పుడు ఆరోపణలు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : బోరబండ బీఆర్ఎస్ కార్పొరేటర్ పీఎ ఇంట్లో డ్రగ్స్, నార్కోటిక్ అధికారులు దాడులు చేశారని మహమ్మద్ ఇస్మాయిల్ (అబ్బు), ఇంట్లో 6 గ్రాముల కొకైన్ స్వాధీనం కేసు నమోదు చేసిన నార్కోటిక్స్, ఎక్సైజ్ అధికారులు అంటూ వాట్సాప్, సామాజి మాధ్యమాలలో చెక్కర్లు కొడుతుండ టంతో ఎక్కడా కూడా పోలీసులు దాడులు చేసినట్లుగాని కేసు నమోదైనట్లుగాని లేకపోవటంతో దీనికి సంబంధించి మహమ్మద్ ఇస్మాయిల్ అలియాస్ అబ్బు తనపై వచ్చిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. కావాలనే కొందరు శనివారం ఉదయం నుంచే సోషల్ మీడియాలో తప్పుడుగా వైరల్ చేస్తున్నారని వారంతా కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని తానుకూడా టీఆర్ఎస్వీ నాయకుడినని తనపై కుట్రలు చేస్తున్నారి ఇందులో ఎలాంటి నిజాలులేవని అన్నారు. తాను కార్పొరేటర్ పీఏ అని ప్రచారం చేస్తున్నారని మాదగ్గర డ్రగ్స్ దొరికాయని వైరల్ చేస్తున్నారని ఇప్పటి వరకు తనపై ఎలాంటి కేసులు ఏమీ లేవని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తాను మాత్రం బాబా ఫసియుద్దీన్ వెంట ఉంటాని ఉద్యమం సమయం అప్పుడుకూడా తాను బాబా ఫసియుద్దీన్‌తోనే ఉన్నాని ఇప్పుడు కూడా ఆయనను నమ్ముకునే ఉన్నాని ఎంతో మంది మధ్యలో వచ్చిపోయారని ఈ సమస్యను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ప్రజాశాంతి పార్టీ పోటీ

ఒ.యూలో మాట్లాడుతున్న కె.ఏ పాల్

తార్నాక, అక్టోబర్ 14 ప్రభాతవార్త: తాను సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ పాల్ పేర్కొన్నారు. ప్రవల్లిక ఆత్మహత్యకు నిరసనగా డా.కె.ఏ పాల్ ఒ.యూకు వచ్చి ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కాలినడకన నడిచి మాట్లాడుతూ నిరుద్యోగంతో మృతి చెందిన ప్రవళిక మరణం అందరిని కలచివేసిందని ఇలాంటి ఘటనలు తిరిగి ఎవరు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు చేసి తమ అందరిమీద భారం మోపుతుందన్నారు.తనను గెలిపిస్తే అప్పులన్నింటిని తీర్చి, విద్యా, ఉద్యోగం, వైద్యం ఉచితంగా ఇస్తానని హామినిచారు. అక్కడ ఏ.పీ, ఇక్కడ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అందరు అభివృద్ధి చెందుతారని అనుకొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించానని చెప్పారు. అక్కడ కేసీఆర్ ఆధ్వర్యంలో నేడు అప్పుల తెలంగాణ అయ్యిందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా ఎంతో అవినీతి జరిగిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్రాల్లో ప్రజా సేవచేసే నాయకులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

సుందరయ్య పార్కులో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థినులు

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులో శనివారం బతుకమ్మ సంబురాలు అంబరన్ని అంటాయి. నారాయణగూడలోని జాహ్నావి విద్యాసంస్థలు, ఆర్క్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. విద్యాసంస్థల అధినేత ఏ.పరమేశ్వర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్‌చైర్మన్ ఏ.లక్ష్మి, ప్రిన్సిపల్స్ భావనా, సరిత, రాజేశ్వరి, సరిత, ఉదయ్, శిల్ప, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. విద్యార్థినులు పెద్దసంఖ్యలో చేరుకుని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

ఖర్గేను కలిసిన గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

ఎఐసిసి అధ్యక్షులు ఖర్గేను కలిసిన గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి

బేగంబజార్, అక్టోబర్ 14ప్రభాతవార్త: ఢిల్లిలో ఎఐసిసి అధ్యక్షులు,పార్లమెంట్ సభ్యులు ఖర్గేను గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. నవంబర్ 30వ తేదిన తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ ఎఐసిసి అధ్యక్షులు ఖర్గేను కలిసి విన్నవించినట్లు గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి తెలిపారు.

బీఆర్ఎస్ నుండి బీజెపిలోకి చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, సాయిబాబా నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువకులు శనివారం మాజీ ఎమ్మెల్యే, బీజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ బీజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే సాధ్యమని భావించి బీజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. బీజెపిలో చేరిన వారిలో సాయిబాబా నగర్‌కు చెందిన రాజు, బుల్లెట్ సాయి, లక్ష్మణ్, లోకేష్, రామ్, అరవింద్ తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్‌లో మహిళల చేరిక

అల్వాల్, అక్టోబరు 14 ప్రభా

అసంతృప్తిలో ఎంపిపి, ఎంపిటిసిలు

-మంత్రి మల్లారెడ్డి రహస్య మంతనాలు
-మనోభావాలు దెబ్బతింటున్నాయన్న ఎంపిపి, ఎంపిటిసిలు
-సర్పంచులే కనిపిస్తారు..మేము మీకు కనిపించమన్న ఎంపిపి,ఎంపిటిసిల వైనం
-ఇంతకీ పార్టీలో ఉంటారా అనేది అనుమానంగా మారిన వైనం..?

శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 14, ప్రభాతవార్త

శామీర్‌పేట మండల ఎంపిపి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసిలు (బిఆర్ఎస్) వారు అంతా అసంతృప్తిలో ఉంటూ మంత్రి మల్లారెడ్డిపై అలక వహించినట్లు స్పష్టం అవుతుంది. ఇక ఎన్నికలు రావటంతో గుర్తింపు లేనిది ఎలా పనిచేస్తామంటూ భీష్మించుకుని వారు కూర్చునట్లు తెలుస్తుంది. సర్పంచులే కనిపిస్తారు..ఇక ఎంపిటిసిలు గుర్తుకు రారు అంటూ వారు లోలోపల ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తుంది. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద జరిగే శామీర్‌పేట మండల బిఆర్ఎస్, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశాన్ని సిఎంఆర్ హాల్‌లో మంత్రి మల్లారెడ్డి ఏర్పాటు చేశారు. అయితే రెండు,మూడు రోజుల నుంచి ఎంపిపి, పలువురు ఎంపిటిసిలు మంత్రి మల్లారెడ్డి తమ మనోభావాలు దెబ్బతీస్తున్నారని, తాము ఈ ఎన్నికల్లో కలిసి పనిచేసేది ఎలా అంటూ ఓ చోట సమావేశమైనట్లు భవిషత్ కార్యచరణ కోసం చర్చించుకున్నట్లు సమాచారం. అయితే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మంత్రి మల్లారెడ్డి బామర్ది శ్రీనివాస్‌రెడ్డి తెలుసుకుని చర్చలు జరిపారు. అయితే వారు ససేమిరా అని అన్నట్లు సమాచారం. మంత్రి మల్లారెడ్డి బామర్ది శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డిలు మజీద్‌పూర్ సమీపంలోని ఓ హోటల్‌లో వారిని కలుసుకుని బుజ్జగించి మాట్లాడుదాం అంటూ సమావేశానికి వారిని తీసుకవచ్చినట్లు తెలిసింది. ఇక సమావేశ అనంతరం మంత్రి మల్లారెడ్డి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాత, పలువురు మండల పార్టీకి చెందిన ఎంపిటిసిలు ఎస్.అశోక్‌రెడ్డి, డి.సాయిబాబు, ఎస్.శ్రీనివాస్‌యాదవ్, ఎస్.ఇందిర, ఎ.ఇందిర, మౌనిక, కె.అశోక్‌లు అందరితో చర్చలు జరిపినట్లు తెలిసింది. మంత్రి మల్లారెడ్డి ముందే ఎంపిపి, పలువురు ఎంపిటిసిలు కూడ తమ మనోభావాలు దెబ్బతినేలా మీరే చేస్తున్నారని అన్నారు. సర్పంచులను చేరదీసి ఎంపిటిసిలను దూరం చేశారని అన్నారు. మా మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎలా పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే మాట్లాడుదామని, ఇక ముందు అలా జరగదని మంత్రి వారికి సూచించినట్లు సమాచారం. అయితే మీ సందేహాలు ఉంటే, మరే ఇతర ఏమైనా అవసరాలు ఉన్నా సమస్యను పరిష్కరిస్తానని అన్నట్లు దీనికి కూడ వారు ససేమిరా అంటూ దాట వేసినట్లు, ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కలిసి పనిచేయాలని వివక్షత అంటూ ఉండదని మంత్రి మల్లారెడ్డి చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. మరో దఫా చర్చలు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరీ బిఆర్ఎస్ పార్టీలో కొందరు ఉంటారా లేక మరేమైనా పార్టీ మారే పరిస్థితితులు ఏమైనా దాపురిస్తాయానేది తెలియాల్సి ఉంది. శామీర్‌పేట మండల ఎంపిపి, ఎంపిటిసిల అసంతృప్తి విషయం గులాబి పార్టీ శ్రేణులలో చర్చనీయాంశంగ మారింది. సర్పంచుల, ఎంపిటిసిల మధ్య విభేదాలు, వివక్షతనే ప్రధాన కారణంగ మంత్రి మల్లారెడ్డి మాత్రం సర్పంచులకే ప్రాధాన్యత గుర్తింపును ఇస్తున్నారని వారి నుంచి వినబడుతుంది. మంత్రి మల్లారెడ్డినే సర్పంచులను చేరదీస్తూ ఎంపిటిసిలను దూరం చేస్తూ పట్టించుకోకుండ దూరం చేస్తూ గుర్తింపులు లేకుండ చేశారని వారు ఆవేదనలో ఉన్నట్లు తెలుస్తుంది. మరీ మంత్రి మల్లారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు మరోసారి చర్చలు జరుపుతారా అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోనూ చర్చనీయాంశంగ మారింది.

మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌కు ఆహ్వానం

ఉప్పల వెంకటేశ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఆమనగల్లు, అక్టోబర్14, ప్రభాతవార్త:

ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో నిర్వహించబోతున్న దసర శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఉత్సవ కమిటీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తను ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, కోశాధికారి బికు మాండ్ల శ్రీనివాస్‌గుప్త, కొట్ర మల్లేశ్‌గుప్తలు శనివారం సాయంత్రం ఉప్పల వెంకటేశ్‌ను కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. అక్టోబర్ 15నుండి 25వరకు దసర శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని అధ్యక్షుడు రాంమోహన్‌గుప్త తెలిపారు.

ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలుపు ఖాయం

శంకర్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కాలె యాదయ్య గెలుపు పక్కా అని చేవెళ్ల గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని శంకర్‌పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని, కెసిఆర్ మూడోసారి సిఎం అవుతారని, చేవెళ్లలో ఎమ్మెల్యేగా యాదయ్య హ్యాట్రిక్ విజయం సాధిస్తారని అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లిమాటలు ప్రజలు నమ్మరని, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా తిరుగులేని పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే యాదయ్యను గెలిపించాలని కోరారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

తలకొండపల్లి అక్టోబర్14,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ హనుమాన్ దేవాలయం చైర్మన్ ముక్తాల నర్సింహులు గౌడ్ శనివారం రాంపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, బలరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో మద్యం పట్టివేత

తలకొండపల్లి అక్టోబర్ 14,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శనివారం అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐసిహెచ్ శ్రీను తెలిపారు. మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో అక్రమంగా 4.5 లీటర్ల మద్యాన్ని విక్రస్తుండడంతో పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా తలకొండపల్లి మండలంలో సడక్ బంద్ కోసం వెళుతున్న ఇద్దరు బిజెపి,ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునలో అక్రమంగా మద్యాన్ని విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు ఆయన తెలిపారు

కొట్టుమిట్టాడుతున్న నిరుద్యోగుల జీవితాలు

శంకర్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలు కొట్టుమిట్టాడుతున్నాయని మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వాలే నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన ప్రవళిక అనేక నిరుద్యోగ యువతి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గత కొంతకాలంగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతోందని, ఎంత కాలం ఎదురు చూసినా ఉద్యోగ నోఫికేషన్ రాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిందని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. ఇంకా లక్షలాదిమంది నిరుద్యోగులు ఎంతో ఆత్మస్థైర్యంతో కోచింగ్ సెంటర్లలో, హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగంపై ఆశతో పని ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పడబోయే ప్రభుత్వం అయినా విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థులకు నిరుద్యోగులకు పెద్ద పీట వేయాలని డిమాండ్ చేశారు.

ఆకట్టుకుంటున్న శ్రీదుర్గామాత మండపం

ఆకట్టుకుంటున్న శ్రీదుర్గాదేవి మండపం

ఆమనగల్లు, అక్టోబర్14, ప్రభాతవార్త:

దసర పండుగ పర్వదినం పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణానికి చెందిన శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. దేవినవరాత్రి ఉత్సవాల సంధర్భంగా శ్రీనివాస కాలనీలో అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. లక్షలు వెచ్చించి తాత్కాలికంగా నిర్మించిన మండపం సినిమా సెట్టింగ్‌ను తలపించింది. భారీ ఏర్పాట్లతో నిర్మించిన మండపం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. మండపం శిల్పకళలతో నిర్మించిన విధంగా ఆకర్షిస్తున్నది. ప్రతిఏడాది లాగే ఈఏడాది కూడా మండపానికి భారీగా ఖర్చు పెట్టి నిర్మించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈమండపం వద్ద తొమ్మిదిరోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తారు.



ఆమనగల్లులో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

కందుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకుఆకర్షితులై వివిద పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం ఆహ్వానించదగ్గ విశయమని మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిదిలోని అన్నోజిగూడ గ్రామంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారిని బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీ లోకి చేర్చుకున్నారు. సందర్భంగా సాదించుకున్న తెలంగాణ సిఎం కేసిఆర్ నాయకత్వంలో సబితారెడ్డి సారద్యంలోప్రగతిపధాన దూసుకు పోతుందన్నారు. పార్టీలకు అధికారం ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ప్రధానమన్నారు. అధి బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమని ప్రజలు గుర్తించారని తెలంగాణాలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పాలనలోఅమలు జరుగుతున్న అబివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని ఈ పథకాలే జరుగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ప్రచార హస్తాలని కార్యకర్తలు ఈ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అందుకే ప్రజలంతాబిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అయా పార్టీల వారు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కొత్తగా పార్టీలోకి వచ్చినవారు పాతవారు

తిమ్మాయపల్లిలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

సమన్వయంతో ఒకే కుటుంబా నిలిచి రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్తి విజయానికికృషిచేయాలని పనిచేసే వారికి పార్టీలో సముచిత స్తానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖఅధ్యక్షులు డిల్లి జంగయ్య, జి యాదయ్య, రామక్రిష్ణ, మహేందర్, గణేష్, అంజి, నారాయణ, విక్రమ్, సురేష్, రవీందర్, దేవేందర్, గిరి. ఎంసిటిసి కాకి రాములు, సర్పంచ్ కాకి ఇందిరాదశరథ, ధశరథ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రత్నాలయంలో నవ దుర్గ యాగం

-రెండవ రోజున జరిగిన యజ్ఞహోమాలు..ప్రత్యేక పూజలు-నేడు కుంకుమార్చన..పూర్ణాహుతి ..గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ రాక

అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో జరుగుతున్న నవ దుర్గా యాగం పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీల దృశ్యం

రత్నాలయంలో రెండవ రోజున నవ దుర్గా యాగం పూజల సందర్భంగ యజ్ఞహోమం పూజలు జరుగుతున్న దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 14, ప్రభాతవార్త

అలియాబాద్ చౌరస్తా సమీపంలో గల రత్నాలయంలో నవ దుర్గా యాగం పూజలు యజ్ఞహోమాలు ఘనంగ జరుగుతున్నాయి. శనివారం రెండవ రోజు శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో నవ దుర్గా యాగం పూజలు, యజ్ఞహోమాలు కొనసాగాయి. 13,14,15తేదీలలో మూడు రోజుల పాటు నవ దుర్గా యాగం పూజలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆదివారం మూడవ రోజు (చివరి రోజున) గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ విచ్చేయనున్నారు. శనివారం జరిగిన ఈ నవ దుర్గా యాగం పూజా కార్యక్రమంలో బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్‌కె నారాయణస్వామీజీ, ఫౌండర్ అండ్ చైర్మన్ సనాతన ధర్మ ఫౌండేషన్ న్యూఢిల్లీ, శ్రీ విద్యాశంకరజీ భారతి స్వామీజీఆఫ్ పుష్పగిరి పీఠం కడప, శ్రీపరమార్థనంద స్వామీజీ, మలయాళ స్వామి,లక్ష్మి నారాయణ ఆశ్రమం వారు పాల్గొన్నారు. ఈ యాగం కోమటిరెడ్డి లక్ష్మిరాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా జరిగింది. దుర్గాదేవిని పురస్కరించుకుని నిర్వహించే పవిత్ర నవరాత్రి ఉత్సవాల ముందు తెలంగాన వ్యాప్తంగ పెద్ద సంఖ్యలో భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీస్వామీజీల ఆశీస్సులు కోరారు. 15న ఆదివారం రోజున నవ దుర్గ యాగం చివరి రోజు జరుగనున్న నవ దుర్గా యాగం కాళరాత్రి యాగం, మహాగౌరి యాగం, మహాసిద్ధిత యాగం మూడు యాగాలు జరుగనున్నట్లు వివరించారు. పూర్ణాహుతిలో భాగంగ జరిగే ఏకాత్మ సహస్ర సహస్రార్చనలో 1008మంది మహిళా భక్తులు పాల్గొననున్నట్లు తెలిపారు. చివరి మూడవ రోజున నవ దుర్గా యాగం పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ విచ్చేసి కుంకుమార్చన,పూర్ణాహుతిలో పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో రత్నాలయం ట్రస్ట్ చైర్మన్ వెంకటేశం, సభ్యులు, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఇనుప కంచె ధ్వంసం చేసిన వారిపై చర్యలు

మహాలింగాపురం గ్రామ శివారులో తొలగించిన పొలాలకు వేసిన ఇనుప కంచె

శంకర్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామ శివారులో తమ పొలాలకు వేసుకున్న ఇనుప కంచెను దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనని మహాలింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి సురేష్‌రెడ్డి శనివారం శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విలేకరులతో మాట్లాడుతూ మహాలింగాపురం గ్రామంలో తమకు సర్వే నెంబర్ 631లో 5.18 ఎకరాలు, 632లో 9 ఎకరాల పైచీలు, 625లో రెండు ఎకరాల పైచీలు పొలం ఉందని తెలిపారు. కాగా ఈ పొలం చుట్టు తాము ఇనుప కంచెను వేయించామని తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన నాయకులు శనివారం జెసిబితో తన పొలానికి వేసిన ఇనుప కంచెను దౌర్జన్యంగా తొలగించారని తెలిపారు. వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిఐ వినాయక్‌రెడ్డికి ఫిర్యాదు చేశామని తెలిపారు.

ఏబీవీపీ ఘట్‌కేసర్ కార్యదర్శిగా భాను నియామకం

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఘట్‌కేసర్ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ నగర ఏబీవీపీ కార్యదర్శిగా జెఎస్ఆర్ భాను రెండోసారి ఎన్నిక అయ్యారు. ఈసందర్భంగా భాను మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజు దోపిడిని అరికట్టేందుకు పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రెండోసారి నగర కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి భాను కృతజ్ఞతలు తెలియజేశారు.

నేటి నుంచి శ్రీరామ-శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ దేవస్థానంలో ఆదివారం నుంచి ఈనెల 23 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, కలశపాశనం అమ్మవారికి అభిషేక అర్చనలు, అగ్నిప్రతిష్ట, మూలమంత్రహోమాలు, అమ్మవారిని మొదటి రోజు బాలత్రిపురసుందరీ అలంకరణ, 16న లక్ష్మీదేవి, 17న పార్వతీదేవి, 18న శీతలాభవానిదేవి అలంకరణ, 10 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం, 19న అన్నపూర్ణదేవి, 20న సరస్వతీదేవి, 21న చండీదేవి, చండీహోమం, 22న దుర్గాదేవి, 23న విజయదశమి సందర్భంగా మహాపూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం శమీపూజ నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలోల భాగంగా ఆలయంలో ప్రతిరోజు కళ్యాణకామేశ్వరీ దేవికి అభిషేకం, అర్చన మూలమంత్రహోమాలు, సాయంత్రం లలిత సహస్రనామాలతో కుంకుమార్చన జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎన్నికల నియమావళిపై అధికారులకు అవగాహన అవసరం : కలెక్టర్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు,పాల్గొన్న అదనపు కలెక్టర్లు, డిసిపి, అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 14, ప్రభాతవార్త

ఎన్నికల నియమావళిపై అధికారులకు పూర్తి అవగాహన అవసరమని, ఎన్నికల సమయంలో అక్రమాలపై ఫిర్యాదులు చేయటానికి సీ-విజిల్ యాప్‌ను, ఎన్నికల అనుమతులకు రాజకీయ పార్టీలు సువిధ యాప్‌ను వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల సంబంధిత అధికారులతో సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అందరు కూడ ఎన్నికల ప్రవర్తన,నియమావళిపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల అక్రమాలపై పిర్యాదులకు సీ-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అక్రమంగ డబ్బు,మద్యం తరలింపు, ఎన్నికల నియమావళికి విరుద్దంగ నిర్వహించే వారిపై ఫిర్యాదుకు సీ-విజిల్‌యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని రాజకీయ పార్టీల అనుమతులకు సువిధ యాప్ ద్వారా వినియోగించు కోవాలన్నారు. సభలు,సమావేశాలు, ర్యాలీలు, వాహనాలు, కార్యాలయాల ప్రారంభం, లౌడ్‌స్పీకర్లు, ఇంటింటి ప్రచారం, బ్యానర్స్‌పలు ప్రచారం వాటి అనుమతులకు సువిధ యాప్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, డిఆర్ఓ హరిప్రియ, డిసిపి జానకి, ఎన్నికల ఈఆర్ఓలు, నోడల్ అధికారులు, పాల్గొన్నారు.

తీరొక్క పూలతో బతుకమ్మ సంబురాలు

షాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను షాబాద్ మండల కేంద్రంలో రామాలయంలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ధూంధాంగా శనివారం జరుపుకున్నారు. మహిళలు రంగు రంగు పువ్వుల తో తీరొక్క బతుకమ్మలను పెర్చుకుని పాటలు పాడుకుతూ ఆటలు ఆడారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

షాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భారత్ వరల్డ్ రికార్డ్‌లో శ్రీనివాస్‌రావుకు స్థానం



కార్యక్రమంలో ధృవపత్రం అందుకు ఒటున్న శ్రీనివాస్‌రావు

ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, అనురాగ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు భారత్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. ఈమేరకు భారత్ వరల్డ్ రికార్డ్ అడ్జడికేటర్ డాక్టర్ దేవేందర్ బండారి చేతుల మీదుగా ఆయన ధృవపత్రాన్ని అందుకున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు నివారించడంలో భాగంగా అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ మనోజాగృతి ఆధ్వర్యంలో భారత్ వరల్డ్ రికార్డ్ ఒక చరిత్ర సృష్టించింది. ఈకార్యక్రమంలో రెండు గంటలపాటు మానసిక ఆరోగ్యంపై గ్రూపు డిమాండ్ స్టేషన్ సెషన్ 100 మంది సైకాలజిస్టులు, కౌన్సిలర్స్ ఒక సింగిల్ వెన్యూలో నిర్వహించారు. ఈసమాజాన్ని ఉన్నతమైన సమాజంగా ఉల్లాసంగా ఉన్నటువంటి మానసిక ఆరోగ్య కోసం నిర్మించే ప్రయత్నంలో భాగంగా ఈరికార్డ్‌ను అందించారు. రికార్డ్‌లో పాల్గొన్న సైకాలజిస్టులు కౌన్సిలర్లు స్టూడెంట్స్, మెంటార్స్ అందరికీ కూడా మహిపతి శ్రీనివాస్‌రావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమం నిర్వహించిన మనోజాగృతి సమస్త వ్యవస్థాపకురాలు డాక్టర్ గీత చల్లా, డాక్టర్ గీతాంజలికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రజలలో నెలకొన్న మానసిక భయాందోళనలు నివృత్తి చేసేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పండుగలు మానసిక ఆరోగ్యంపై అనే అంశంపైన రెండు గంటల పాటు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు భారత్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధృవపత్రం అందజేసింది. రాష్ట్ర పోలీసు అడిషనల్ డైరక్టర్ స్వాతిలక్రా ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారని మహిపతి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏయూ యాజమాన్యం, అధ్యాపకులు శ్రీనివాస్‌రావును అభినందించారు.

నేటి నుంచి గాయత్రి మహాక్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

శామీర్‌పేట, అక్టోబరు 14, ప్రభాతవార్త

తూంకుంటలోని గాయత్రి మహాక్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో ఉన్న శ్రీగాయత్రి మహాక్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఎస్‌వివి ఎల్.ఎన్.మూర్తి తెలిపారు. ఈ నెల 15నుంచి 24వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. రోజు వారీగ వివిధ రూపాల్లో నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని మూర్తి కోరారు. 15న ఆదివారం బాలత్రిపుర సుందరిదేవిగ, 16న కంచి కామాక్షిదేవిగా, 17న మధురమీనాక్షిదేవిగ, 18న వనదుర్గ దేవిగా, 19న మహాలక్ష్మిదేవిగ, 20న సరస్వతిదేవిగ, 21న అన్నపూర్ణదేవిగ, 22న కనకదుర్గదేవిగ, 23న రాజరాజేశ్వరిదేవిగ, 24న మంగళవారం చివరి రోజున నిజరూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆయన తెలిపారు. 24న విజయదశమి సందర్భంగ అమ్మవారికి అభిషేకం, నిజరూప దర్శనం, వాహన పూజలు, శమీపూజలు నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

నూనె గింజల సాగుతో రైతులకు అధిక లాభాలు

నూనె గింజల సాగు బస్తాలు అందజేస్తున్న దృశ్యం

షాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

నూనె గింజల సాగుతో రైతులకు అధిక ల

రసవత్తరంగా సాగుతున్న క్రీడా పోటీలు

రసవత్తరంగా జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు

మొయినాబాద్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు నువ్వా నేనా అన్నట్లు రసవత్తరంగా జరుగుతున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగను ఆటపాటలతో సంబురంగా నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉప కార్యదర్శి వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల ఆటలను ప్రత్యక్షంగా వీక్షించారు. వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మహిళా ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్, క్రీడా పోటీలను, కార్యక్రమాలను దగ్గర ఉండి పర్యవేక్షించారు. ప్రాంతీయ క్రీడాధికారి ఉదయ్ భాస్కర్, ప్రిన్సిపల్ వై.సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ ఆదిబాబు, విద్యార్థుల వసతి సౌకర్యాలను, క్రీడలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

అంకుశాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న క్రీడాపోటీలు

అండర్ 19 కబడ్డీ విభాగంలో జగద్గిర్ గుట్ట బాలికల పాఠశాల విద్యార్థులతో తలపడుతున్న గౌలిదొడ్డి పాఠశాల విద్యార్థినిలు.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ ప్రిన్సిటన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌సీ బాలికల పాఠశాలల ఆధ్వర్యంలో 9 వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు రెండో రోజు శనివారం కొనసాగాయి. మూడో రోజు ఆటల పోటీల్లో పలు విభాగాల్లో క్రీడాకారులు వ్యక్తిగత పోటీల్లో విజయం సాధించిన వారిలో అండర్ 14 షార్ట్‌పుట్‌లో ప్రథమ స్థానం మహేశ్వరంకు చెందిన కీర్తన, నల్ల కంచికి చెందిన కీర్తన, అమన్‌గల్‌కు చెందిన హిందూ విజయం సాధించినట్లు తెలిపారు. అండర్ 17 షార్ట్‌పుట్ క్రీడాపోటీల్లో నల్ల కంచికి చెందిన మమత, మేడ్చల్‌కు చెందిన ప్రణీతలు గెలుపొందినట్లు తెలిపారు. అండర్ 17 విభాగంలో 800 మీటర్ల పరుగుపందెంలో కమ్మదనంకు చెందిన వర్షిత ప్రథమ స్థానంలో గెలుపొందగా, జగద్గిర్ గుట్టకు చెందిన భానుశ్రీకి ద్వితీయ స్థానం, మూడో స్థానంలో అక్షిత విజయం సాధించినట్లు తెలిపారు. అండర్ 19 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో జగద్గిర్ గుట్ట పాఠశాలకు చెందిన హంస ప్రథమ స్థానం పొందగా నందిని తృతీయ స్థానం పొందినట్లు తెలిపారు. కమ్మదనంకు చెందిన అశ్విని ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. క్రీడాపోటీలను ఆర్‌సీవో నాగ కళ్యాణి, రజనిలు పర్యవేక్షించారు. డీసీవో సుధాకర్, ఉపేంద్ర స్వామిలతో పాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి
- వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్.

కొందుర్గు, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) :

క్రీడాకాంక్షలు క్రీడల పోటీలల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ సూచించారు. శనివారం నాడు కొందుర్గులో జై భీమ్ ప్రీమియర్ లీగ్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు. క్రీడల వలన పోటీతత్వం శరీరాదారుఢం పెరుగుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి డైరెక్టర్ జగదీశ్వర్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు భీమారం మానయ్య దుర్గని శ్రీను, బాజిగారి శ్రీను, మామాపాష, భ్యాగరి రవీందర్, తొండపల్లి దర్శన్,, రాజాభూషన్, పోమాల శ్రీకాంత్, బండమీడి నిరంజన్, కాడిగళ్ల మహేందర్, గూడిసే పవన్ కుమార్, కరాటే రమేష్, నిర్వహాకులు తదితరులుపాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ శంకర్

బొంరాస్‌పేట్,అక్టోబర్14,ప్రభాతవార్త ఃపోలీస్‌లు అంటే ప్రజల రక్షణ, శాంతిభద్రతల కాపాడడం వారి విధి వీటితోపాటు అపదలో ఉన్న వారికి మేమున్నాం అంటూ బొంరాస్‌పేట్ఎస్ఐ శంకర్ అర్ధరాత్రి పురిటి నోప్పులతో అల్లాడుతున్న మహిళాలను ఆసుపత్రిలో చేర్చి మానవత్వం చాటుకున్నారు.ఎస్ఐ ఇంటి పక్కనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కూలీలుఆశోక్ దంపతులు అద్దెకు ఉంటున్నారు.దినసరి కూలీతో వారు జీవనం కొనసాగిస్తూ ఉంటారు.శుక్రవారం అర్ధరాత్రి 1గంటకు ఆశోక్ భార్యకు పురిటి నొప్పులు రావడంతో ఆ సమయంలో ఎక్కడికి వెళ్లాలో తెలియక వారు పక్క ఇంటిలో అద్దెకు ఉంటున్న ఎస్ఐ శంకర్ ఇంటి తలుపు తట్టారు.విషయం తెలుసుకున్న ఎస్ఐ తక్షణమే పురిటి నొప్పులతో అల్లాడుతున్న మహిళలతోపాటు భర్త ఆశోక్‌ను తన స్వంత కారులో అక్కడి నుండి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేర్చిన కొంతసేపటికే ఆ మహిళాకు సుఖప్రసవం కాగా పండంటి మగ పిల్లవాడికి జన్మనిచ్చింది. తమకు అపదలో సహయం చేసిన ఎస్ఐ శంకర్‌కు ఆ దంపతులు చేతులెత్తి మొక్కారు.

దసరా నవరాత్రుల ఉత్సవాలకు మండపాల ఏర్పాటు

బొంరాస్‌పేట్,అక్టోబర్14,ప్రభాతవార్త ఃబొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా దసరా నవరాత్రు ఉత్సవాల కోసం భక్తులు మండల పాలను ఏర్పాటు చేస్తున్నారు.మండల కేంద్రంతో పాటు తుంకి మెట్ల తదితర గ్రామాలలో ఈ మండపాలతోపాటు రకరకలైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు తొమ్మిది అవతరాలలో ఆమ్మవారికి ప్రత్యేక పూజాలు నిర్వహిస్తారు.

తుంకిమెట్లలో ఏర్పాటు చేస్తున్న మండపం

అభివృద్ధిలో తాండూరు నెంబర్‌వన్

- రూ.కోట్లాది నిధులతో తాండూరు ప్రాంత అభివృద్ధి
- మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు
- ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిపై ప్రగతి నివేధిక అందించిన
- తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

తాండూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త :

దేశంలో ఎక్కడా లేని విధంగా తాండూరు ప్రాంతం అభివృద్ధిలో దూసుకు పోతుందని స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. రూ. కోట్లాధి నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీల చూపు బీఆర్ఎస్‌పై ఉందని అన్నారు. తాండూరు ప్రజల ఆశీర్వాదంతోనే ఇంత అభివృద్ధి జరిగిందని.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శనివారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండర్ హోటల్‌లో నియోజకవర్గంలోని అన్ని మండలాల విలేకరులతో ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల పరిపాలనలో తాండూరు ప్రాంతంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రగతి నివేధిక విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో పాటు సీఎం కేసీఆర్ ఇస్తున్న కొండంత బలంతో గత ఐదేళ్లగా తాండూరును అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. తాండూరు అభివృద్ధికి, సంక్షేమానికి కావలసిన నిధులకు కొరత లేకుండా సీఎం కేసీఆర్ చూస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల ఓర్వలేక పోతున్నాయని అన్నారు. బీజేపీకి మత పిచ్చి తప్ప మరో కటి లేదని, కాంగ్రెస్‌కు అధికారదాహం తప్ప ప్రజల మీద ప్రేమలేదని మండిపడ్డారు. మనందరం కుటుంబసభ్యులలా కలిసి ఆనందంగా ఉండటం వాళ్లకు నచ్చడం లేదన్నారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని.. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. తాండూరు ప్రాంత అభివృద్ధికి కోట్లాధి రూపాయల నిధులు కేటాయించారని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ.1672.49కోట్లు, సంక్షేమానికి రూ.1648.12కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు. తాండూరు పట్టణంలో రూ.1191కోట్లు, మండలానికి రూ.236.14కోట్లు, యాలాల మండలానికి రూ. 97.77కోట్లు, బషీరాబాద్ మండలానికి రూ.68.18కోట్లు, పెద్దేముల్, కోట్‌పల్లి మండలాలకు రూ.78.54కోట్లు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. తాండూరు చరిత్రలో లేని విధంగా నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. తాండూరులో నర్సింగ్ కళాశాల, బషీరాబాద్‌లో జూనియర్ కళాశాల, ఐటీఐ కాలేజీ, ట్రాఫిక్ పోలీస్టేషన్, బీసీ, అంబేద్కర్, బంజారా, మైనార్టీ, క్రిష్టియన్ ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కాగ్నా నిధిపై బ్రిడ్జిల నిర్మాణం, భూగర్భ జలాల పెరుగుదల కోసం చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు నిధులు తీసుకురావడం జరిగిందని వివరించారు. తట్టేపల్లిలో ఒక టీఎంసీ రిజర్వాయర్‌కు అనుమతులు తీసుకురావడం జరిగిందని, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తీసుకురావడం జరిగిందని, ఇండస్ట్రియల్ పార్కు, ఆటోనగర్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, నియోజకవర్గంలో నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులతో ఎంతో ప్రగతి సాధించడం జరిగిందని గుర్తు చేశారు. తాండూరు ప్రజల ఆశీర్వాదంతోనే ఇంత అభివృద్ధి జరిగిందని.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదాలతో, మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డిల సహకారంతో, ఎంపీ రంజిత్‌రెడ్డి సలహాలతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా 1లక్ష మెజార్టీతో మరో సారీ ఎమ్మెల్యేగా గెలువడం ఖాయమని రోహిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీశైలంరెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, ఫ్లోర్‌లీడర్ శోభారాణి, కౌన్సిలర్ నీరజా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్లోళ్ల నర్సింలు, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌చారీ, పట్లోళ్ల నర్సింలు, సిద్రాల శ్రీనివాస్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రగతి నివేధిక విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

సరిహద్దు చెక్‌పోస్టులో పటిష్ట నిఘా

-అక్రమ మద్యం,డబ్బులు తరలింపుకు అడ్డుకట్ట వేయాలి
-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలిన
జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తెలంగాణా-కర్నాటక రాష్ట్ర సరిహద్దులోని చెకేపోస్టుల్లో పటిష్ట నిఘా ఏర్పాటుతో అక్రమ మద్యం,డబ్బులు తరలింపునకు అడ్డుకట్ట వేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్,కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ అన్నారు.శనివారం పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డితో కలిసి దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ చెక్‌పోస్టును పరిశీలించారు.అనంతరం చెక్‌పోస్టు దగ్గర పోలీసులతో కలసి పలు వాహనాల తనిఖీలు చేపట్టారు.అలాగే కొడంగల్ మండల పరిధిలో రావులపల్లి సమసా ్యత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రహదారిపై వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.వాహనాల్లో డబ్బులు,మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బంది పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కొడంగల్ తహశీల్దార్ బి.విజయ్‌కుమార్,సీఐ రాములు, కొడంగల్, దౌల్తాబాద్ ఎస్సైలు భరత్‌రెడ్డి,రమేష్,పోలీసు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రకల్ చెక్‌పోస్టును పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ,డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

సార్వత్రిక ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న పార్టీలు

-ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్న అధికారులు

కందుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల సమరానికి ఎన్నికల కమిషన్ నుండి ప్రకటన రావడంతో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహన ఏర్పాట్లు చేస్తుండగా రాజకీయ పార్టీలు ప్రచార పర్వానికి సిద్ధమవుతున్నారు. జరుగబోయే ఎన్నికలలో మహేశ్వరం నియోజనకవర్గం నుండి మూడు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రేస్, బాజపా పార్టీలు పోటీ లో ఉంటాయి. ఇతర పార్టీలు పోటీలో నిలిచిన ప్రధానపోటీ మాత్రం ఈ మూడు పార్టీల మధ్యనేఉంటుంది ఈ పార్టీలకు కింది స్తాయి నుండి బలమైన క్యాడర్ ఉన్నది. అయితే పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాల్సిఉంది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పొసబితా ఇంద్రారెడ్డిని పార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమరానికి శంఖారావం పూరించి ముందుగా కార్యకర్తలను సమాయత్తం చేస్తు ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు గత పాలకులకు పాలనలో తెలంగాణ ప్రాంతం ఏవిదంగా వేనుకబాటుకు గురైంది నేడు బిఆర్ఎస్‌పాలనలో ప్రగతిని గుర్తించాలని ప్రజలకు వివరించాలని సమాయత్తం చేస్తుంది. ఇప్పటికే గ్రామాల వారిగా పార్టీ పరంగా పర్యవేక్షకులను నియమించింది. ఇక కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించకపోయినా నాయకులు మాత్రం తమదైన బానిలో కార్యకర్తలతో అత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తు ఎన్నికల సమరానికి సమాయత్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అధికార బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తు ప్రజా వ్యతిరేక విదానాలను. ఉద్యమకారులకు దక్కని గౌరవాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్ పార్టీ కి అవకాశం ఇవ్వాలని కార్యకర్తలకు ఉద్భోదిస్తు గడప గడపకు కాంగ్రేస్ అనే కార్యక్రమంతో ముందుకు పొతుంది. ఇక బిజెపి మాత్రం అభ్యర్థికరారు ఇంకా జరుగలేదు. నాయకులు ఎవరికి వారు అన్నట్లు ఉన్నారు కార్యకర్తలను సమాయత్తం చేయడంలోను వెనుకబడిపోతుంది. ఎన్నికల సమరం దగ్గరపడుతుండగా అభ్యర్తుల ప్రకటనను పార్టీ అధిష్టానం ప్రకటించడంలో జాప్యం చేయడం వలన కార్యకర్తలలో నైరాస్యం అలుముకోవడంతో పాటు అయా ప్రాంతాలలో కార్యకర్తలు పార్టీలు మారడం నాయకులకు తలనొప్పిగా మారింది. గతంలో జరిగిన ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రేస్, బిఆర్ఎస్, బిజెపిలు పోటీ పడగా కాంగ్రేస్ పార్టీ విజయం సాదించింది. రెండవ స్తానంలోబిఆర్ఎస్ నిలువగా మూడవస్తానంలో బిజెపి నిలిచింది. అయితే కాంగ్రేస్ పార్టీ తరపున గెలిచిన సబితాఇంద్రారెడ్డినియోజకవర్గం అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీలో చేరింది. మంత్రిగా ఉంటుప్రభుత్వంనుండి పెద్ద మొత్తంలో నిదులు తీసుకువచ్చి నియోజవర్గాన్ని ప్రగతి బాటపట్టించారు. అవిశ్రాంతంగా పిచేస్తుందని అభివృద్ధిపైన మంచి అవగహన ఉన్నదని ప్రజలలో మంచి పేరుంది. ఇప్పటికే నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ, లాకాలేజీ, డిగ్రీ కాలేజీలను తీసుకురావడం జరిగింది. ఇంటింటికి తాగునీరు, అనేక సంక్షేమ పథకాలు ప్లస్ పాయింట్‌గా మారాయి. రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి ప్రణాలికలు రచిస్తు ప్రజల ముందుకు వెలుతుండగా అధికారులు ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు. నియోజకవర్గం పరిది గ్రామీణ ప్రాంతంతో పాటు అర్భన్ ప్రాంతం. పట్టన ప్రాంతంకలగలిపి ఉంది. ఇందులో ఒటర్లకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయడం వంటి వాటిపైననామినేషన్‌ల దాఖలుతోపాటు పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఎన్నికల నియమావలి ప్రకారం అక్రమాలు జరుగకుండా ప్రత్యేక నిఘాను పెట్టారు. జరుగబోయే సార్వత్రిక ఎన్నికలు రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకం కాగా అధికార యంత్రాంగానికి గొప్ప సవాల్‌గా మారింది.

యూనియన్ బ్యాంకు ఎటీయంలో చోరీ

-ఎటిఎంను ధ్వంసం చేసిన దుండగులు

కోట్‌పల్లి,అక్టోబరు 14, ప్రభాతవార్త :

కోట్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు యూనియన్ బ్యాంకు ఎటీయం చోరికి పాల్పడి ద్వంసం చేసిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. శుక్రవారం నాడు అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో ఏవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎటీయం ద్వంసం చేసి పరారుయ్యారు దీంతో వెంటనే స్థానిక ఎస్సై ప్రవంతి,క్లూస్ టీం అక్కడికి వెళ్ళి పరిశీలించారు. ఎటీయంకు ఫింగర్ పింట్ ఉన్నదని దీని ఆధారంగా బ్యాంకు ఎటీయంకు ధ్వంసం చేసిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్‌కు చారవాణీ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని తను యూపిలో ఉన్నానని రెండు రోజుల్లో బ్యాంకు వస్తానని సమాధానం ఇచ్చారని బ్యాంకు మేనేజర్ వచ్చక సీసీ పుటేజ్ పరిశీలిస్తామన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవంతి పేర్కొన్నారు,

మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేక రోజుకో దోంగతనం..!

మండల కేంద్రంలో సరిగా సీసీ కెమెరాలు లేక రోజుకో దోంగతనం జరుగుతానే ఉన్నాయని గత రెండు సంవత్సరాలు కిందట అప్పటి ఎస్సై వెంకట్‌నారాయణ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల నాయకులకు చెప్పిన పట్టించుకోలేదని ఇలాంటి ఘటనలు ఎన్నో చోటు చేసుకుంట్నాయని మండల వాసులు తీవ్రంగా మండి పడుతున్నారు. గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు లేకపోవడంతో మండల కేంద్రంలోని మార్కెండేయ మందిరంలో ఉన్న నవగ్రహాలను రాడ్డుతో తోలగించి గుడి ముందున్న మురుగు కాల్వాలో వేశరని ఇప్పుడెమో ఎటీయంనే ద్వంసం చేయడం రోజు రోజుకు మండలంలో దోంగలు రెచ్చిపోతున్నారని మండల వాసులు వాపోతున్నారు. ఇప్పటికైన నాయకులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు,

కోట్‌పల్లిలో ఎటీయంను పరిశీలిస్తున్న క్లూస్ టీం,

రహస్యంగా సమావేశమైన యువజన కాంగ్రెస్

('వార్త' కథనానికి స్పందన)

- ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్న సీనియర్ కాంగ్రెస్



హైదరాబాదులోని ఓ గెస్ట్ హౌజ్‌లో సమావేశమైన యువజన కాంగ్రెస్ శ్రేణులు

మాడ్గుల, అక్టోబర్ 14, ప్రభాతవవార్త:

కల్వకూర్తి నియోజకవర్గంలో 'సీనియర్ కాంగ్రెస్‌కు యువజన కాంగ్రెస్ దూరమనే' శీర్షికతో శనివవారం 'వార్త' దినపత్రికలో ప్రత్యేక కథనం వెలువడిన విషయం తెలిసిందే.దీంతో కల్వకూర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్‌లో ఒక్క సారిగా అలజడి మొదలయ్యింది. హైదరాబాదులోని ఓ గెస్ట్ హౌజ్‌లో యువజన కాంగ్రెస్ నేతలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో తామంత పార్టీ నిర్ణయించిన అభ్యర్థికే మద్దతు ఇద్దాము..లేక సుంకిరెడ్డికి అండగా ఉందామ అనే చర్చలు పెద్దఎత్తున జరిగినట్లు సమాచారం.పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే తామంత నష్టపోతామని కొందరంటే..సీనియర్లు తమను పట్టించుకొకుంటే ఎలా కలుద్దామని మరికొందరు అన్నట్లు తెలిసింది.ఈ పరిణామాలతో కాంగ్రెస్ అలర్ట్ అయ్యింది. ఈ నెల 17,18తేదీల్లో ముఖ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండ కలసికట్టుగా పనిచేద్దామనే సంకేతాలుఇస్తున్నట్లు తెలుస్తుంది.

కిరాణ కొట్టులో మద్యం పట్టివేత

ఆమనగల్లు, అక్టోబర్14, ప్రభాతవార్త:

కిరాణ దుకాణంలో అక్రమంగా అమ్ముతున్న మధ్యం బాటిళ్ళను ఆమనగల్లు పోలీసులు పట్టుకున్నారు. మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడమే కాకుండా కిరాణ కొట్టు యజమానిపై కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో శనివారం ఏఎస్ఐ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈక్రమంలో గ్రామంలోని లక్కారపు రాములు కిరాణా దుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణంలో అక్రమంగా నిలువ చేసిన మధ్యం బాటిళ్ళు గుర్తించారు. వీటిని స్వాధీనం చేసుకుని ఏఎస్ఐ బాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బల్‌రాంనాయక్ తెలిపారు.

ప్రగతి ఫలాలు కెసిఆర్ పుణ్యమే

-రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
-నందిగామలో సిసి రోడ్లు వేగవంతం

సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ అక్టోబర్14,ప్రభాతవార్త :

ఎన్నికల నోటిఫికేషన్‌కు నెల రోజుల ముందే అభ్యర్థులను ప్రకటించిన అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలోనూ అదేజోరు కొనసాగిస్తున్నారు.నందిగామ మండల కేంద్రంలో పూజ్య బాపూజీ మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ జాతీయ రహదారి వరకు నిర్మిస్తున్న డౌటర్‌పై రోడ్డును సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి యుద్ధ ప్రాదిపదికన రహదారిని నిర్మించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లవెళ్లలా అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభివృద్ధి పనులపై రాజీలేని పోరాటం చేయటం గర్వించదగినదన్నారు.నందిగామ మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల విషయమై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ కృష్ణ,ఈశ్వర్ యాదవ్,ఎర్రగారి రమేష్, బీఆర్ఎస్ నాయకులు తుప్పుదు కిష్టయ్య,విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు, ఎర్రగారి కృష్ణ,బీస జంగయ్య,బీస నర్సింగ్ రావు,బీస శ్రీనుతో పాటు కాంట్రాక్టర్ భిక్షపతి,సీనియర్ నేత సి.కృష్ణ గౌడ్,ఉమ్మెంతాల స్వామి,పబ్బతి కరుణాకర్, చెన్నగళ్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ బరిలో వైఎస్ఆర్‌టిపి పోటీ ఖాయం

కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త

కొడంగల్ అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ పోటీ చేయడం ఖాయమని ఆ పార్టీ నాయకులు తమ్మళి బాల్‌రాజ్ తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ ఎన్నికల ప్రచార రథాలు సిద్దమైనట్లు తెలిపారు.వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ తరపున తాను కొడంగల్‌లో పోటీ చేయనున్నట్లు చెప్పారు.పార్టీ అధిష్టానం నుంచితనకు ఆదేశాలు రావడం జరిగిందన్నారు.ఇందుకుగాను నియోజకవర్గంలోఐదు ప్రచార రథాలను తయారు చేయించినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి పార్టీని బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు.దివంగత సీఎం వైఎస్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారని,భవిష్యత్తులో తెలంగాణ రా